# **ఈశ్వర నిరూపణము**

## ఈశ్వరుని లక్షణములు

**<u>సర్వేశ్వరత్వం</u>**
(సర్వమును నియమించువాడు)

**<u>సర్వశేషిత్వం</u>**
(సర్వమును అతనికి వినియోగింపదగి యుండుట)

**<u>సర్వకర్మసమారాధ్యత్వం</u>**
(సర్వకర్మలుచేతను ఆరాధింపదగి యుండుట)

**<u>సర్వఫలప్రదత్వం</u>**
(అన్నిఫలములను ఇచ్చుట)

**<u>సర్వాధారత్వం</u>**
(సర్వమునకునా ధారుండగుట)

**<u>సర్వకార్యోత్పాదకత్వం</u>**
(అన్నికార్యవస్తువులను బుట్టించుట)

**<u>సర్వశబ్దవాచ్యత్వం, సర్వజ్ఞానవిషయత్వం,స్వస్వజ్ఞానేతర సమస్తద్రవ్య శరీరత్వం</u>**
(తనజ్ఞానము, తానునుతప్ప, నితరములగు ఇతర ద్రవ్యములన్నియుశరీరముగాగల్గియుండుటమున్నగునవి ఈశ్వర లక్షణములు)

## జగత్తుకు త్రివిధకారణము ఈశ్వరుడు

### ఉపాదాన కారణము
సూక్ష్మచిదచిద్విశిష్ట భగవత్స్వరూపము స్థూల చిదచిద్విశిష్టముగా మారుచున్నది

### నిమిత్త కారణము
సత్యసంకల్పుడగుచు జగత్సృష్టిని నియమించుట

### సహకారి కారణము
ఈశ్వరుడు కాలాదులంతర్యామి గానుండి సృష్టి చేయును

<u>అంతరాదిత్యవిద్య, దహరవిద్య, సర్వవిద్యలును నారాయణపరములే</u>

## జగత్తుకు కారణము శ్రీమన్నారాయణుడే

### <u>ప్రకృతి</u>
- ✓ "స ఐక్షత ప్రజాం ను సృజా ఇతి" ఇత్యాది శ్రుతులు జగత్కారణమునకు ఈక్షణము (సంకల్పము) అను చేతన ధర్మమును చెప్పుచున్నవి.
- ✓ ప్రకృతియందు ఈక్షణము సంభవింపదు కనుక ప్రకృతి జగత్కారణమనుట సరిపడదు

### <u>సత్తు,ఆకాశము, ప్రాణము</u>
- ✓ సర్వశాఖాప్రత్యయన్యాయము, ఛాగపశున్యాయము అనుసరించి సామాన్యవాచకములైన సదాది శబ్దములకు బ్రహ్మరూప విశేషార్థమునందు పర్యవసానము కలుగును
- ✓ సర్వశాఖాప్రత్యయన్యాయము – అన్నిశాఖలయందు చెప్పబడిన జ్ఞానమును ఏకరూపముగా నుండవలయుననుట
- ✓ ఛాగపశున్యాయము – సామాన్యవాచక శబ్దములకు విశేషార్థమునందు బర్యవాసము

### <u>ఇంద్రుడు, అగ్ని, సూర్యుడు, సోముడు, కుబేరుడు, యముడు, వరుణుడు,</u>
- ✓ వీరు కర్మవశ్యులుగాను బరిమితమగు నైశ్వర్యము కలవారుగను సంహారకర్తలుగాను శ్రుతివలనతెలియబ డుటచే వీరు జగత్కారణభూతుల గుటకు వలనుపడదు

### <u>శివుడు, శంభు,రుద్రుడు</u>
- ✓ రుద్రునికి చతుర్ముఖునుండి పుట్టుక శ్రుతులయందు చెప్పబడుటచేతను కారణత్వము చెప్పరాదు
- ✓ నారాయణునందే పర్యవసానము సిద్ధించును

## మాయావాదులు

- ✓ బ్రహ్మ ఒక్కటే సత్యము
- ✓ అది నిర్గుణము
- ✓ దానికంటే భిన్నమగు జ్ఞాత/జ్ఞేయము మున్నగునవి యాబ్రహ్మమునందే పరికల్పితములు. అవి యన్నియును మిధ్యయే
- ✓ అవిద్యచె బ్రహ్మమే సంసారమును పొందును
- ✓ తత్త్వమసిత్యాదులవలన నభేదజ్ఞానము కలిగినచో సంసారము నివర్తించును
- ✓ నిర్విశేషమగు చిన్మాత్రబ్రహ్మమునందే వేదాంత వాక్యములకు తాత్పర్యము

## రామానుజ సిద్ధాంతం

- ✓ శ్రుతులు నారాయణునికే కారణత్వమును చెప్పుచున్నాయి . భేదశ్రుతులకును అభేదశ్రుతులకును విరోధము లేదు. వానికి ఘటక శ్రుతులు విషయభేదమును నిరూపించి అవిరోధము చెప్పుచున్నవి .
  - a. జగదబ్రహ్మములకు శరీరశరీరి భావము – రెండు వస్తువులు – భేద శ్రుతులకు విరోధము లేదు
  - b. జీవబ్రహ్మములు అపృధక్సిద్ధ సంబంధముచే నవినాభూతములుకనుక నైక్యవ్యవహారము ఉపపన్నమే – అభేద శ్రుతులకు విరోధములేదు
- ✓ సగుణ నిర్గుణ శ్రుతులకును విషయభేదముచేతనే విరోధము పరిహృతమెయ్యేను
  - a. సగుణ శ్రుతులు – పరమాత్మ కళ్యాణగుణ విశిష్టుడు అని ప్రతిపాదించుచునవి
  - b. నిర్గుణ శ్రుతులు – పరమాత్మ హేయగుణ రహితుడని ప్రతిపాదించుచునవి
- ✓ జ్ఞాతృజ్ఞేయాదులను కల్పించు అవిద్యయు ప్రమాణసిద్ధము కాదు
- ✓ బ్రహ్మమే జగద్రుపకార్యముగా బరిణమించుట ప్రమాణసిద్ధము కావున జగత్తు సత్యమే అగును
- ✓ అవిద్యచే సంసారము కల్గినదన్నచో జీవునియందుండు దోషములన్నియు బ్రహ్మయందు సంభవించవలసివచ్చును
- ✓ అవిద్యను నివర్తింపజేయునది వేరొక్కటి కలదని చెప్పుటయు అసాధ్యమగును
- ✓ అద్వైతవాదము సంభవింపదు. నిర్విశేషచిన్మాత్రబ్రహ్మము సిద్ధింపదు
- ✓ నారాయణునికే జగత్కారణత్వం, మోక్షప్రదత్వం మున్నగు గుణములు సంభవించునవి కనుక బ్రహ్మము సవిశేషమే అగును
- ✓ కారణమునకు, కార్యమునకు అభేదము విశిష్టాద్వైతమున సిద్ధించుచున్నది.
  - a. కారణము - సూక్ష్మచిదచిద్విశిష్ట బ్రహ్మ
  - b. కార్యము - స్థూల చిదచిద్విశిష్ట బ్రహ్మ
- ✓ ఈమతమున ఇట్లు ఈశ్వరుని అంగీకరించుటచే నిరీశ్వరసంఖ్యమును, మీమాంసమతమును నిరాకృతములు
- ✓ ఈశ్వరుడే జగదుపాదానకారణమనుటచే నీశ్వరుడు నిమిత్తకారణముమాత్రమేయని తలంచుచున్న యోగ,పాశుపత , నైయాయిక మతములు ఖండింపబడుచున్నాయి
- ✓ బాల్యము,యౌవనము, కౌమారము మున్నగునవస్థలు మొదలగు దోషములు శరీరగతములేకాని జీవునియందుండవు, అట్లే చీదచిత్తులయందలి వికారములు తచ్ఛరీరియగు పరమాత్మకు సంభవింపవు. కావున బ్రహ్మము నిర్వికారమనెడి శ్రుతులకును విరోధము లేదు

### ఈశ్వరుని వ్యాపకత్వం

- స్వరూపముచేత
- శరీరముచేతను
- జ్ఞానముచేతను

### ఈశ్వరుని గుణములు

| | |
|---|---|
| సత్యత్వము, జ్ఞానత్వము, ఆనందత్వము, అమలత్వము | ఈశ్వరుని స్వరూపమును నిరూపించు ధర్మములు |
| జ్ఞానము, శక్తి | నిరూపితమగు స్వరూపముయొక్క ధర్మములు |
| సర్వజ్ఞత్వము, సర్వశక్తిత్వము | సృష్టికి ఉపయోగించు గుణములు |
| వాత్సల్యము, సౌశీల్యము, సౌలభ్యము | భక్తులాశ్రయించుటకు ఉపయోగించు ధర్మములు |
| కారుణ్యము | భక్తులను రక్షించుటకుపయోగించు ధర్మములు |

### ఈశ్వరుడు సృష్టిస్థితిసంహారకర్త

- ✓ అండమును సృజించి పిమ్మట చతుర్ముఖదక్షాదులందును కాలమునందును నంతర్యామిగానుండి <u>సృష్టి</u>జేయును
- ✓ విష్ణవతార రూపముగాను మనుకాలదులందంతర్యామిగానుండి రక్షణము (<u>స్థితి</u>) చేయుచుండును
- ✓ రుద్రకాలాంతకాదుల యంతర్యామిగానుండి <u>సంహారము</u> చేయును

### ఈశ్వరుడు – మూడువిధముల పరిచ్ఛేదములేనివాడు

- **దేశ పరిచ్ఛేదము** – నిక్కనున్నాడు అక్కడలేడు అనిచెప్పుటకు వీలులేకుండా నంతటనుండుట
- **కాల పరిచ్ఛేదము** – నీకాలమున నున్నాడు ఆకాలమునలేడు అనుచెప్పుటకు వీలులేకుండా అన్నికాలములయందు నుండుట
- **వస్తు పరిచ్ఛేదము** – నీవస్తువనున్నాడు ఆవస్తువునలేడు అనుటకు వీలు లేనట్లు అన్నివస్తువులందును నంతర్యామిగానుండుట

### ఈశ్వరుడు

- పర ( పరమపదము)
- వ్యూహ (జగద్సృష్టి చేయుటకోసం)
- విభవ
- అంతర్యామి
- అర్చ

#### వ్యూహ

**<u>వాసుదేవ</u>**

- ✓ జ్ఞాన, బల, ఐశ్వర్య, వీర్య, శక్తి, తేజస్సు షడ్గుణములుండును
- ✓ కేశవ
- ✓ నారాయణ
- ✓ మాధవ

**<u>సంకర్షణ</u>**

- ✓ జ్ఞాన, బల గుణములుండును
- ✓ శాస్త్ర ప్రవర్తనము,సంహారము చేయును
- ✓ గోవింద
- ✓ విష్ణు
- ✓ మధుసూదన

**<u>ప్రద్యుమ్న</u>**

- ✓ ఐశ్వర్య, వీర్య గుణములుండును
- ✓ ధర్మోపదేశమును,సృష్టిని చేయును
- ✓ త్రివిక్రమ
- ✓ వామన
- ✓ శ్రీధర


**<u>అనిరుద్ధ</u>**

- ✓ శక్తి తేజస్సు గుణములుండును
- ✓ తత్వజ్ఞానమును , రక్షణమును గావించును
- ✓ హృషీకేశ
- ✓ పద్మనాభ
- ✓ దామోదర

ఈ అవతారములు 12 మాసములకు , పన్నిద్దరు సూర్యులకును నధిదైవములు, , ద్వాదశోర్ధ్వ పుండ్రములందును ఈ కేశవాదులకు స్థానము విధింపబడిండి

## ఈశ్వరుని వ్యూహావతారములు

| | |
|---|---|
| కేశవ | బంగారపు రంగు - నాలుగు చక్రములను ధరించువాడు |
| నారాయణ | నల్లని రంగు - నాలుగు శంఖములను ధరించువాడు |
| మాధవ | ఇన్ద్రనీలమణి వంటి కాంతి కలవాడు - నాలుగు గదలను ధరించువాడు |
| గోవింద | చంద్రుని వంటి కాంతి కలవాడు - నాలుగు శార్ జ్ఞములను ధరించువాడు |
| విష్ణు | పద్మ కింజల్కములవంటి కాంతి కలవాడు - నాలుగు హలములను ధరించువాడు |
| మధుసూదన | తామరపువ్వువంటి కాంతి కలవాడు - నాలుగు ముసలములను ధరించువాడు |
| త్రివిక్రమ | అగ్ని వంటి రంగు - నాలుగు ఖడ్గములను ధరించువాడు |
| వామన | బాలసూర్యకాంతి కలవాడు - నాలుగు వజ్రాయుధములను ధరించువాడు |
| శ్రీధర | పుండరీకమువంటి కాంతి కలవాడు - నాలుగు పట్టిశమములను ధరించువాడు |
| హృషికేశ | మెరుపు వంటి కాంతి కలవాడు - నాలుగు ముద్గరాయుధములను ధరించువాడు |
| పద్మనాభ | సూర్యుని వంటి కాంతి కలవాడు - పంచాయుధములను ధరించువాడు |
| దామోదరా | ఆర్ద్రపురుగు వంటి కాంతి కలవాడు - నాలుగు పాశములను ధరించువాడు |




## విభవ అవతారములు

( మనుజాదులతో సమానరూపమున నావిర్భవించిన

రామాదిరూపములు - 10)

| | |
|---|---|
| మత్స్య | వేదములను అపహరించిన సోమకాసురుని చంపి బ్రహ్మదేవునికి బ్రమాణములగు వేదములను ఇచ్చుటకు ధరిచిన అవతారము |
| కూర్మ | దేవతలకు జరామరణములు లేకుండజేయు అమృతమును జనింపచేయుటకు మందర పర్వతమును ధరించుటకు దరించినరూపము |
| వరాహ | సంసార సాగరమున మునిగిన జనులను ఉద్దరించుటకై తనభార్యయగు భూదేవిని సముద్రమునుండి యుద్ధరించుటకు ధరించిన రూపము |
| నారసింహ | ఆశ్రితరక్షణార్ధము హిరణ్యకశిపునియింట స్థంభమున అవతరించిన రూపము |
| వామన | జగత్పాపమును తనపాదారవిందజలముతో పోగట్టి జగద్రక్షణముకై అవతరించిన రూపము |
| పరశురామ | దుష్ట క్షత్రియులును సంహరించుటకు ధరించిన రూపము |
| శ్రీరామ | శరణాగతరక్షణార్ధము ధర్మస్థాపనార్ధం అవతరించిన రూపము |
| బలభద్ర | ప్రలంబాది దుష్టసంహారార్ధము అవతరించిన రూపము |
| శ్రీకృష్ణ | మోక్షోపాయము అనుగ్రహిచుటకు ధరించిన రూపము |
| కల్కి | అధార్మికులను సంహరించి పూర్ణ ధర్మమును జనింపజేయుటకు కలినిర్మోచనమునకు అవతరించిన రూపము |

- ✓ అవతారములకు భగవదిచ్ఛయే కారణముకాని కర్మ కాదు
- ✓ వీనికి బ్రయోజనము దుష్టజనసంహారపూర్వకముగా సాధుజన సంరక్షణ

### అంతర్యామి

- ✓ జీవునియందు స్వర్గనరకాదులయందు కర్మానుభవమును పొందుచున్నప్పుడు కూడ యోగులకుమాత్రము చూడదగియుండ రూపముతో హృదయదేశమున నివసించిన రూపము ( జీవగతదోషములుమాత్రము అంతర్యామి రూపుని స్పృశించవు

### అర్చ

- ✓ ఆశ్రితులకిష్టమైన ద్రవ్యమును శరీరముగా స్వీకరించి యా ప్రతిమయుందు అప్రాకృతము, దివ్యమునగు శరీరముతో అర్చకునికఅధీనుడై అతని యిచ్ఛానుసారముగా గృహ, గ్రామ, నగరాది ప్రదేశములందుండి పరిపూర్ణుడగు రూపము
- ✓ అది స్వయంవ్యక్తము, దైవము,సైద్ధము, మానుషము అను నాల్గు విధములు
- ✓ అర్చావతారము షడ్గుణపూర్ణము